తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
ఆదివారం 26 ఏప్రిల్ 2026 | పేజీలు : 8
Follow :

# అవినీతికి నిలువుటద్దం.. ఇందుగుల రోడ్డు నిర్మాణం!

**ఇందుగుల రోడ్డు నిర్మాణంలో డస్ట్ రాజకీయం వనపర్తి జిల్లా చిన్నారుల శ్రమ దోపిడీ**

**అధికారుల మామూళ్ల మత్తు నిబంధనలకు పాతర వేస్తూ ఇసుక బదులు కంకర పొడి (డస్ట్) వినియోగం**



**మాడుగులపల్లి, ఏప్రిల్ 25( జనంసాక్షి):** ప్రజాధనం తోవ తప్పుతోంది నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు అధికారుల పర్యవేక్షణ అటకెక్కింది మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం ఇప్పుడు అవినీతికి నిలువుటద్దంగా మారింది మాడుగులపల్లి నుంచి ఇందుగులకు వెళ్లే ప్రధాన రహదారి పనుల్లో సాగుతున్న అక్రమాలు ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారాయి

**వనపర్తి జిల్లా చిన్నారుల శ్రమ దోపిడీ చట్టం చుట్టమైందా?**

ఈ అక్రమాల్లో అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే, రోడ్డు పనుల్లో బాల కార్మికులను వినియోగించడం. ముఖ్యంగా వనపర్తి జిల్లా నుంచి వచ్చిన చిన్నారులను ఇక్కడ వెట్టిచాకిరీకి గురిచేస్తున్నారు. బడికి వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన వయసులో, తక్కువ కూలీకి వస్తారన్న కక్కుర్తితో కాంట్రాక్టర్లు ఈ కఠినమైన పనుల్లో వారిని పెడుతున్నారు ఎండలో, భారీ యంత్రాల మధ్య వనపర్తి జిల్లాకు చెందిన చిన్నారులు ప్రాణాలకు తెగించి పనులు చేస్తున్నా, స్థానిక అధికారులకు కనబడకపోవడం శోచనీయం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 బాల కార్మిక నిషేధ చట్టం-2016 ప్రకారం ఇది అత్యంత తీవ్రమైన నేరం

**ఇసుక మాయం డస్ట్‌తో మాయాజాలం**

ఏదైనా రోడ్డు పటిష్టంగా ఉండాలంటే దాని పునాది బలంగా ఉండాలి నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణంలో నిర్ణీత మోతాదులో ఇసుకను మిగతా 2లో

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## కలెక్టర్ అనురాగ్ జయంతి





**యాదాద్రి కరస్పాండెంట్ ఏప్రిల్, 25 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో పర్యటించగా మార్కెట్ యార్డులో వలిగొండ, మల్లేపల్లి గ్రామాల ధాన్యం పోయడం జరుగుతుందని మల్లేపల్లి గ్రామానికి చెందిన రైతులు ముందుగా ధాన్యం పోయడంతో వలిగొండకు చెందిన రైతుల ధాన్యం మార్కెట్ యార్డులో పోసుకోవడానికి ఇబ్బంది జరుగుతుందని దీంతో తాము మధ్య దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని తమ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా మిగతా 2లో

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో శనివారం పర్యటించిన ఆయన మండల పరిధిలోని వేపలగడ్డ, ముసలిమడుగు గ్రామాల్లో లబ్దిదారులు తాటి సరోజిని, పెద్దోజు అనూషల నూతన ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కలగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుని యజమానులుగా మారిన లబ్దిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అదేవిధంగా లక్ష్మీపురంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నూతన గృహ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, హౌసింగ్ ఏఈ మురళీనాయక్, సర్పంచ్, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక స్థిరత్వం, క్రమశిక్షణ : జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

**భువనగిరి కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా ముగిసిన రీజినల్ యోగ క్రీడా పోటీలు**

**73 విద్యాలయాల విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన స్పోర్ట్స్ మీట్**



**భువనగిరి, ఏప్రిల్ 25 (జనంసాక్షి)** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం భువనగిరి వేదికగా నిర్వహించిన రీజినల్ స్పోర్ట్స్ మీట్ యోగ పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. అండర్-14, అండర్-17, అండర్-19 బాలురు, బాలికల విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాలయ మేనేజిమెంట్ కమిటీ నామిని చైర్మన్, జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ముగింపు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్. చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 73 కేంద్రీయ విద్యాలయాల నుంచి విద్యార్థులు పాల్గొనడం ఈ పోటీల విశిష్టత అని తెలిపారు. యోగ పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించబడిందన్నారు. రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు న్యాయనిర్ణేతలు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం భువనగిరితో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. యోగ మన జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, మానసిక స్థిరత్వం, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో యోగ న్యాయనిర్ణేతలు, విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

# పరిశుభ్రత పాటిస్తేనే మలేరియాపై విజయం

## ప్రపంచ మలేరియా దినోత్సవంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పిలుపు





**భువనగిరి టౌన్, ఏప్రిల్ 25 (జనంసాక్షి)** పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వల నివారణ ద్వారానే మలేరియా వంటి దోమల వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భువనగిరి జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాత టైర్లు, ఉపయోగంలో లేని కూలర్లు, పారేసిన కొబ్బరి బొండాలు, ఖాళీ పాత్రలు, మురుగు గుంటలు వంటి చోట్ల నీరు నిల్వ ఉంటే దోమలు విస్తరిస్తాయని హెచ్చరించారు. అందువల్ల ప్రతి కుటుంబం స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల నిల్వ నీటిని తొలగించడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మలేరియా నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పాండు నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎన్. వంశీకృష్ణ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీణ, పట్టణ వైద్యాధికారి డాక్టర్ నిరోషా, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నల కోసం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసిన టి ఆర్ ఫౌండేషన్

**చండూరు, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**

శనివారం రోజు మండలంలోని పుల్లెంల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రైతులు,కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి ప్రారంభించిన బొబ్బల మురళి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేసవి కాలంలో రైతుల కోసం కొనుగోళ్ల కేంద్రాల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.భవిష్యత్తులో రైతు కుటుంబాల కోసం మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.మట్టి కుండల స్థానంలో చల్లని వాటర్ టిన్స్ ఏర్పాటు చేయడమని అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు నకిరేకంటి లింగస్వామి గౌడ్, పిన్నింటి నరేందర్ రెడ్డి, చెరుకు లింగయ్య, పేసర్ల హరీష్ , కొడతం కిరణ్ కుమార్ రెడ్డి, పోలె రవి, ఇరిగి శివ, ముక్కాముల సైదులు, ఇరిగి వెంకన్న, మందడి నర్సి రెడ్డి, పోలె మల్లయ్య, పోలె శ్రీను, నకిరేకంటి రాకేష్, ముక్కాముల నరేష్, పాలకూరి వాసు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే" పథకం ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు భరోసా.. ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

**చండూరు, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిజెడ్ సాంక్షన్ ఎకో సిస్టం) పథకంలో భాగంగా శనివారం ఆయుష్మాన్ భారత్ (ఏబీపీ ఎం జె ఏ వై) ఆరోగ్య బీమా కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చండూరులోని పి.ఆర్. గెస్ట్ హౌస్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పించింది. చెత్తను సేకరించే వారు (వేస్ట్ పిక్చర్స్), సెప్టిక్ ట్యాంకులు శుభ్రపరిచే కార్మికులను గుర్తించి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 7 మంది కార్మికులకు 5 లక్షల రూపాయల విలువైన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను అందజేశారు.ఈ కార్డు ద్వారా ప్రభుత్వం సూచించిన అధునాతన వైద్యశాలల్లో 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య చికిత్స పొందే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ...'నమస్తే' పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. కార్మికుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ కార్డు ద్వారా వారు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం పొందే వీలుంటుందని తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కార్మికుల భద్రత, వారి వృత్తిపరమైన గౌరవం, సుస్థిర జీవనోపాధిని పెంచడమే మా లక్ష్యం. మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రతలో అత్యాధునిక యంత్రాలను వాడటం ద్వారా మానవ ప్రమేయాన్ని తగ్గించి, 'సున్నా మరణాల' లక్ష్యాన్ని సాధించడమే నమస్తే పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ డా. కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, చైర్ పర్సన్ భూతరాజు దశరథ,కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామసుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మశ్రీనివాసు, కొన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి
### సర్పంచ్ నాగు నాయక్

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**

ఉపాధి హామీ పనులను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మలోత్ నాగు నాయక్ అన్నారు. మండలం బూరుగుల తండాలో గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి మంచినీటి సౌకర్యం ఓఆర్ఎస్ పౌడర్ గ్రామ సర్పంచ్ మలోతు నాగు కూలీలకు పంపిణీ చేశారు. ఉపాధి హామీల కూలీలు రెండు మీటర్ల వెడల్పు రెండున్నర మీటర్ల పొడవు. 0.9 ఎత్తు కొలతలతో చేసిన వారికి 307 రూపాయలు వచ్చే విధంగా పనిని కల్పించాలని ఎండాకాలం ఉదయం ఏడు గంటలకు పనులకు వెళ్లాలని ఎండాకాలం జాగ్రత్త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, ఆశ వర్కర్ సౌజన్య, వార్డ్ నెంబర్ నాగు, బంగారి నాగు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**నేరేడుచర్ల( జనంసాక్షి)**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పున్న నాగిని మాట్లాడుతూ దోమలు పుట్టకుండా - కుట్టకుండా చూసుకోవాలి, చిన్న ప్రాణులు (దోమలు) పెద్ద జబ్బులు రాకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సల్వాది శ్రీనివాస్,సూపర్ వైజర్ లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, ఏఎన్ లు రేణుక, సునీత, మమత,ఆశా కార్యకర్తలు,పావని, పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
### కలెక్టర్ అనురాగ్ జయంతి

టార్పాలిన్ కవర్ల సమస్యను పరిష్కరించాలని రైతులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయవద్దని రైతులకు తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్ కవర్లను అందించాలని ఆయన అధికారులకు సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తేమ, మట్టి లేకుండా చూసుకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారిని రోజారమణి, తహసిల్దార్ దశరథ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**జన గణనను సమర్థవంతంగా నిర్వహించాలి..**

జన గణనను ఎన్యుమనేటర్లు, అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఎన్యుమనేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యుమనేటర్లతో మాట్లాడుతూ జనగణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. స్వీయ గణనపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఈనెల 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశము ఉంటుందని, దీంతో జనగణన కొంత సులువుగా పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, ఆలకుంట్ల శ్రీను, ఎన్యుమనేటర్లు పాల్గొన్నారు.

## అవినీతికి నిలువుటద్దం.. ఇందుగుల రోడ్డు నిర్మాణం!



వినియోగించి పనులు చేయాలి కానీ,ఇక్కడ కాంట్రాక్టర్లకు ఆ నిబంధనలు వర్తించవు కాబోలు ఇసుక వాడితే ఖర్చుపెరుగుతుందన్న ఉద్దేశంతో, దాని స్థానంలో నాణ్యత లేని కంకర పొడి (డస్ట్) ను విచ్చలవిడిగా వాడుతున్నారు ఈ డస్ట్‌తో రోడ్డు నిర్మిస్తే అది లోపల గట్టిదనాన్ని కోల్పోయి, వాహనాల రాకపోకలు మొదలైన కొద్దిరోజులకే కుంగిపోతుంది కేవలం పైపైన రంగు పూసి లోపల డస్ట్‌తో నింపేస్తున్న ఈ నాణ్యత లేని రోడ్డు, మొదటి వర్షానికే కొట్టుకుపోవడం ఖాయమని స్థానికులు మండిపడుతున్నారు అధికారుల నిర్లక్ష్యం అంతా అడ్జస్ట్ మెంట్ మాయేనా? క్షేత్రస్థాయిలో పనులు జరుగు తుంటే ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షక సిబ్బంది ఏం చేస్తున్నట్లు? వనపర్తి నుంచి వచ్చిన పిల్లల చేత పనులు చేయిస్తున్నా, నాణ్యత లేని మెటీరియల్ వాడుతున్నా ఏ ఒక్కరూ తనిఖీ చేసిన దాఖలాలు లేవు అధికారులు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి కమిషన్ల మత్తులో జోగుతున్నారని, అందుకే ఈ అక్రమాలు బాహాటంగా జరుగు తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజల డిమాండ్ వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇందుగుల రోడ్డు పనులను తనిఖీ చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు వనపర్తి జిల్లా బాల కార్మికులను వెట్టిచాకిరీ నుంచి విముక్తి కలిగించి, బాధ్యులపై సెక్షన్ 14 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతుపై రెట్టింపు భారం ఒకవైపు మిల్లర్ల కోతలు మరోవైపు లారీ డ్రైవర్ల వసూళ్లు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 25 (జనంసాక్షి):**

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతును అటు మిల్లర్లు, ఇటు రవాణాదారులు కలిసి నిలువునా దోచుకుంటున్నారు ప్రభుత్వ నిబంధనలు కాగితాలకే పరిమితం కావడంతో, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించాల్సిన లారీ యజమానులు, డ్రైవర్లు కొత్త దందాకు తెరలేపారు బస్తాకు రెండు రూపాయలు అదనంగా ఇస్తేనే లారీలను లోడింగ్ పాయింట్ వద్దకు తీసుకొస్తామని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికే రవాణా ఛార్జీలు ప్రభుత్వం భరిస్తున్నప్పటికీ, రైతుల నుండి ఈ అదనపు వసూళ్లు చేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది డబ్బులు ఇవ్వని పక్షంలో లారీలను నిలిపివేస్తూ రవాణాను ఆలస్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరోవైపు, కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వెళ్లిన ధాన్యానికి మిల్లర్లు భారీగా కట్టింగులు విధిస్తున్నారు తరుగు పేరుతో క్వింటాకు నిర్ణీత పరిమాణం కంటే ఎక్కువ కోత విధిస్తుండటంతో రైతులకు అపార నష్టం వాటిల్లుతోంది ఒకవైపు అదనపు రవాణా ఖర్చులు, మరోవైపు మిల్లర్ల కోతలతో పెట్టుబడి కూడా రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు మండలంలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి వర్ష సూచనలు ఉన్న తరుణంలో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు వారు అడిగినంత ఇచ్చుకోక తప్పడం లేదు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి, మాడుగులపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి, ఈ అక్రమ వసూళ్లను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## బీఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు

**బీబీనగర్ (జనంసాక్షి):**



కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై హైకోర్టు ఎలాంటి క్లీన్ చీట్ ఇవ్వక పోయినా ఏ తప్పు చేయనట్టు బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ మండల నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ కోసం ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయడాన్ని కోర్టు పూర్తిగా సమర్థించిందని, కేవలం నోటీసు జారీ ప్రక్రియలో జరిగిన సాంకేతిక లోపాలను మాత్రమే కోర్టు ప్రస్తావించిందే తప్ప భారత రాష్ట్ర సమితి నాయకుల్ని నిర్దోషులని చెప్పలేదని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఏ తప్పు చేయనట్టు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ప్రాణహిత చేవెళ్ల అని పేరు పెడితే దాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చి తనకు పేరు ఉండాలని కేసీఆర్ గారు లక్షల కోట్లు సంపాదించుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి విషయాలను ప్రజలకు తెలియజేయకుండా కాంగ్రెస్ పార్టీ..భారత రాష్ట్ర సమితి నాయకులను ఇబ్బందుల గురిచేస్తుందని తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానేసి నిజాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గ్రహించిన భారత రాష్ట్ర సమితి నాయకులు ఏదో విధంగా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ఉద్దేశంతోటే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.

## కల్లూరు మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేత



**కల్లూరు ఏప్రియల్ 25(జనంసాక్షి)**

గత తొమ్మిది నెలలుగా కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను చెల్లించకపోతే వారి జీవనాన్ని ఏ విధంగా కొనసాగించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రశ్నించారు. శనివారం మున్సిపల్ కార్మికుల తొమ్మిది నెలల పెండింగ్ విత్తనాలు చెల్లించాలని కోరుతూ కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గత నెలలోనే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ చర్చలు జరిపి 15 రోజుల్లో జీతాలను వేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకు జీతాలు చెల్లించకపోవడం దురదృష్టకరమైన విషయం అన్నారు . సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత చర్చలు జరిగిన తర్వాత ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 9 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. వారికి ఇంటి రెంట్ తో పాటు, నిత్యవసర వస్తువులు కొనుక్కోవటం కూడా ఇబ్బందిగా మారిందన్నారు. 9 నెలల వేతనాలను చెల్లించని యెడల మే రెండవ తారీకు నుండి నిరవధిక సమ్మె చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసును కల్లూరు సబ్ కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా సమితి సభ్యులు రహమతుల్లా , తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఓదల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి సయ్యద్ వజీర్ మియా, కల్లూరు మున్సిపల్ నాయకులు సుధాకర్, ప్రకాష్, గొల్లమందల యశోద , అంజలి , బాబు, మణిరాజ్ , చింతపల్లి శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీలో ముగిసిన 24 గంటల నిరసన దీక్ష

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ కర్మాగారంలో అడ్మిన్ బ్లాక్ వద్ద చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన 24 గంటల మహా నిరసన దీక్షను శనివారంతో విజయవంతంగా ముగిసింది. 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ మెరుగైన వేతన ఒప్పందం సాధించడమే లక్ష్యంగా ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు ఈ పోరాటం నిర్వహించగా 24 గంటల పాటు అడ్మిన్ బ్లాక్ ఎదుట నిరసన చేస్తున్న కార్మికులకు సీనియర్ కార్మిక నాయకులు గోనె దారుగా నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ మంచినీరు, ఆహారం తీసుకోకుండా 24 గంటల పాటు కఠినదీక్ష నిర్వహించామని, ఈ దీక్ష ద్వారానైనా యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పంద విషయంలో గుర్తింపు సంఘం, యాజమాన్యం కాలయాపన చేయడం తగదని... సమస్యలపై స్పందించకుంటే రానున్న కాలంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. దీక్షకు సహకరించిన కార్మికులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలి

**బీబీనగర్ (జనంసాక్షి):**



ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీబీనగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చి కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. చట్టం మార్చి హక్కుగా ఉన్న పనిని అడుకునే విధంగా మార్చారని విమర్శించారు. చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం యాంత్రికరణ విధానాన్ని పెంచడం యంత్రాలకు పనులు కల్పించడం వల్ల ఉపాధి కూలీలకు పని కల్పించకుండా పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. అనంతరం సూపరిండెంట్ రవి శివకుమార్, ఏపీవో కళావతి గార్లకు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు కొలిచెలమె ప్రసన్న, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్, మండల నాయకులు ఎస్.డి ఉమర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎన్. నర్సింహ, ఓ. లత, బి. నర్సింహ, బి. శివకుమార్, బండారి శ్రీరాములు, సత్యలక్ష్మి , సబిత , లావణ్య , దీపిక , చిత్రా, కృష్ణవేణి, సప్న , రేణుక , మమత తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**బీబీనగర్ (జనంసాక్షి):**

మండలంలోని రామునిగుండ్ల తండాకు చెందిన బానోతు రజితకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచ్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను కత్తితో పొడిచి హత్య

**చంద్రుగొండ, ఏప్రిల్ 25( జనం సాక్షి):**



భార్యపై అనుమానంతో కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన సందర్భంగా చోటుచేసుకుంది. దీనికి సంబంధించి చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 21న భార్య పున్నేశ్వరి (42) పై అనుమానంతో బొప్పి నాగరాజు గొడవపడి కూరగాయలు కోసే కత్తితో ఆమె ఎడమ డొక్కలో పొడవడంతో తీవ్ర గాయం అయింది . విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 25 రాత్రి సుమారు రెండు గంటల 30 నిమిషాల సమయంలో మృతి చెందింది. మృతురాలి అక్క చాపల మడుగు చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వల్లపుదాసు సైదులు సేవలు మరువలేనివి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గన్ మెన్ వల్లపుదాసు శ్రీను సోదరుడు వల్లపుదాసు సైదులు సేవలు మరువలేనివని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. శనివారం ఆయన సంతాప కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సైదులు మరణం బాధాకరం అన్నారు. ఆయన అందరితో కలిసి మెలిసి ఉండే వాడని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు దేవరం అనితప్రభాకర్ రెడ్డి, జిల్లా పోలీస్ సంఘం నాయకులు బెల్లంకొండ రామచందర్, బెల్లంకొండ శ్రీను, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, కౌన్సిలర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యుల పాలిట 'అన్నం' దాతకు ఘన సన్మానం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సమాజ సేవా దృక్పథంలోనే ఉన్నాయని బేగంపేట ఎయిర్ పోర్టు అధికారులు ప్రశంసించారు. అంబేద్కర్ 136వ జయంతిని పురస్కరించుకుని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, బేగంపేట శాఖలోని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా హాజరవ్వగా ఆయన సేవా యజ్ఞాన్ని చూసి అధికారులు, సిబ్బంది భావోద్వేగానికి లోనయ్యారు.



**- నిలబడి గౌరవ వందనం..**
అన్నం ఫౌండేషన్ ద్వారా 200 మంది అనాథలు, వయోవృద్ధులు, మూగజీవులకు అందుతున్న సేవలను, ముఖ్యంగా కరోనా కష్టకాలంలో దిక్కులేని వందలాది మృతదేహాలకు శ్రీనివాసరావు స్వయంగా నిర్వహించిన అంత్యక్రియల దృశ్యాలను ఆడియో–వీడియో రూపంలో సభికులకు ప్రదర్శించారు. మానవత్వమే మతంలా సాగుతున్న ఆయన సేవలను చూసి జనరల్ మేనేజర్ వాసంశెట్టి వెంకటేశ్వరరావుతో సహా వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, అధికారులు లేచి నిలబడి చప్పట్లతో ఆశీర్వదించారు.

**- ఘనంగా సత్కారం.. రూ. 25 వేల ఆర్థిక సాయం**
ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఏఐ జనరల్ మేనేజర్ వాసంశెట్టి వెంకటేశ్వరరావు, ఏజీఎం గంగావత్ వెంకన్న మరియు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్టీపీసీ , హెచ్ఏఎల్ , ఐఐసిటి, ఎన్జిఆర్ఐ , బిఎస్ఎన్ఎల్, రైల్వేస్, ఎయిర్ ఇండియా, నిమ్స్ ప్రతినిధులు కలిసి అన్నం శ్రీనివాసరావును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ లో ఆశ్రయం పొందుతున్న అభాగ్యుల ఆకలి తీర్చేందుకు గాను ఎయిర్ పోర్ట్ అథారిటీ తరపున రూ. 25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతకుముందు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తమ సేవలను గుర్తించి సాదరంగా ఆహ్వానించినందుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.





## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన సర్పంచ్ బోడా బాలు నాయక్

**టేకులపల్లి, ఏప్రిల్ 25(జనంసాక్షి):**
టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా టేకులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా బాలు నాయక్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.25 వేలు ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ తన ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలంలో గ్రామపంచాయతీ అభివృద్ధి తో పాటు గుడి బాగోగులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరు మండలంలో రేషన్ షాపులపై విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

### మూడు రేషన్ షాపులు సీజ్



**కల్లూరు ఏప్రియల్ 25(జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధి , కొర్లగూడెం, పేరువంచ, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖాన్ ఖాన్ పేట గ్రామాల్లోని రేషన్ దుకాణాలపై హైదరాబాద్కు చెందిన విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి అంజయ్య ఆధ్వర్యంలో అధికారుల బృందం శనివారం ఆకస్మికంగా దాడులు చేశారు. మూడు గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వలు అధికంగా ఉండటాన్ని గుర్తించిన అధికారులు మూడు షాపులను సీజ్ చేశారు. ఖాన్ ఖాన్ పేట రేషన్ షాప్ లో 64 క్వింటాళ్లు, పేరువంచ రేషన్ దుకాణంలో 12.5 కింటాళ్లు, కొర్లగూడెం రేషన్ దుకాణం లో 128కింటాళ్ళ రేషన్ బియ్యం నిల్వలు అధికంగా ఉన్నాయని విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి అంజయ్య తెలిపారు. ఈ మేరకు మూడు షాపులు సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రేషన్ షాపులపై దాడుల కార్యక్రమంలో విజిలెన్స్ టాస్ఫోర్స్ ఏఎస్ఐ వెంకటకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ సైదయ్య, సివిల్ సప్లై డి టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలన పై అవగాహన ర్యాలీ

**టేకులపల్లి, ఏప్రిల్ 25(జనంసాక్షి):**
ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని సులానగర్ పిహెచ్సి ఆధ్వర్యంలో శనివారం మలేరియా నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రాందాస్ ఆదేశానుసారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ నేతృత్వంలో ముత్యాలపాడు క్రాస్ రోడ్డులో అవగాహన ర్యాలీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా అనేది దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, ముఖ్యంగా వర్షాకాలం నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సమయానికి గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే మలేరియాను పూర్తిగా నియంత్రించ వచ్చని పేర్కొన్నారు.మలేరియా వ్యాధి లక్షణాలలో జ్వరం, వణుకు, చెమటలు పట్టడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయని చెప్పారు. ఈ లక్షణాలు ఉన్న వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని లేదా సమీప ప్రభుత్వ ఆసుపత్రి ని సంప్రదించి మలేరియా నిర్ధారణ కొరకు ఉచితంగా చేసే రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదని సూచించారు. రాత్రి సమయంలో దోమతెరలు ఉపయోగించడం,పూర్తి చేతుల బట్టలు ధరించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ప్రభుత్వం మలేరియా నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని, దోమలను నివారిద్దాం మలేరియాను తరిమికొడదాం మలేరియాను అంతం చేసే దిశగా ఇప్పుడు మనం కృషి చేయగలమని,ఆ పని ఈ రోజు నుండే మనం తప్పకుండా చేద్దాం అంటూ ప్రతి ఒక్కరూ మలేరియా వ్యాధిపై, దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటే ప్రభుత్వం నిర్దేశించిన 2030 సంవత్సరం కల్లా మలేరియా రహిత సమాజం నిర్మాణం కచ్చితంగా సాధ్యమవుతుందని వైద్యాధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి జాబిశెట్టి శ్రీనివాస్ రావు పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, మలేరియా నోడల్ ఆఫీసర్ నాగుబండి వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు గుజ్జ విజయ కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు చందన, శైలజ, హారిక,రుక్సానా, ధరణి, ఇంద్రజ,నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సింగరేణి నర్సింగ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




## కూచిపూడి రిథమ్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవి నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 25 (జనంసాక్షి):**
పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్‌లో కూచిపూడి రిథమ్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఎస్పీఐ లైలా, ఏఎస్ఐ శంకర్ దీప ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారుల ప్రతిభను అభినందించారు. ఈ శిబిరంలో కూచిపూడి, జానపద, పాశ్చాత్య నృత్యాల్లో చిన్నారులకు శిక్షణ అందిస్తున్నారు. శిబిరం ముగింపు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డాన్స్ మాస్టర్ నారామల్ల శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిర్ చైర్మన్ సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జినుకల సైదులకు చికిత్స కోసం ఆర్థిక చేయూత

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 25 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన జినుకల సైదులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి గుండె శస్త్రచికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, భూదాన్ పోచంపల్లికి చెందిన సాక్షి సమరం వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.38,330 లను శనివారం హైదరాబాద్‌లోని ఓజోన్ ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సైదులును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ ఎం.ఏ షరీఫ్, చేరాల లింగస్వామి, వేముల సుమన్ గౌడ్, జినుకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి కోలా శంకర్ గౌడ్‌కు సిపిఐ ఘననివాళి

**❍ఉపాధి హామీ పథక రక్షణ కోసం నూతన బిల్లు తేవాలని డిమాండ్ ❍మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం**

**❍పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**

**మోటకొండూరు, ఏప్రిల్ 25(జనంసాక్షి):**
ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సాగిన పోరాటంలో ఆత్మబలిదానం చేసుకున్న డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ మృతి పట్ల సిపిఐ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ముసుకు పెంటారెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

**శంకర్ గౌడ్‌కు నివాళులు**
గతంలో జరిగిన ఆర్టీసీ సమ్మెలో భాగంగా పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని మరణించిన కోలా శంకర్ గౌడ్ త్యాగాన్ని వారు స్మరించుకున్నారు. కార్మిక వర్గ సమస్యల కోసం ప్రాణాలర్పించిన ఆయన కుటుంబానికి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**ఉపాధి హామీపై డిమాండ్లు**
కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న నూతన వికాసిత్ భారత్ గ్యారంటీ పథకం వల్ల పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి విఘాతం కలిగే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు.కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను వ్యతిరేకిస్తూనే, రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం పటిష్ట అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక నూతన బిల్లును తీసుకురావాలి ప్రతి కూలీకి ఏడాదిలో 125 రోజులకు తగ్గకుండా పని కల్పించాలని, చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన జీవనోపాధి హక్కులకు సామాజిక భద్రత కల్పించాలని, ఉపాధి హామీలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రేగు సిద్దయ్య, మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, బోళ్ల శీను, పల్లె వెంకన్న, బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ, ఎండి. శంషుద్దీన్, శనిగల భాగ్యమ్మ, నల్ల రాములు, జీవికులపల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి

**లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగతిన దిగుమతి చేసుకోవాలి**

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుడిపల్లి,పి.ఏ.పల్లి మండలాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకోనిరావాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి కల్పించిన మద్దత్తు ధర పొందాలని రైతులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉంటే రెవిన్యూ శాఖ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు.ధాన్యం లోడింగ్ అయిన లారీలను మిల్లర్లు త్వరగతిన దిగుమతి చేసుకోవాలని మిలర్లకు సూచించారు. ఆయన వెంట గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి,గుడిపల్లి తహసీల్దార్ మధుహాసిని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మద్దిమడుగు ప్రభాకర్, మండల రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత జన్మదినాన్ని అధికారిక పండుగగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి**

**నేడు రాష్ట్ర పండుగగా జరగనున్నవాసవి మాత జన్మదిన వేడుకలు**

**పెనుబల్లి ఏప్రిల్ 25(జనంసాక్షి)**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జన్మదినం రోజును అధికార పండుగగా గుర్తించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పెనుబల్లి మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం,సాక్షాత్ ఆది పరాశక్తి స్వరూపం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు.ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమినాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే ఈ వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ ఏడాది ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా జయంతి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయని .అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.శ్రీ వాసవీ మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అలాగే సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు పెనుబల్లి మండల ఆర్యవైశ్యుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పసుమర్తి విశ్వనాథ్ తెలిపారు.

## మోత్కూర్‌లో ఉపాధి హామీ పనులు అడ్డుకుంటున్న ఎమ్మెల్యే బీజేపీ నేతల తీవ్ర ఆరోపణలు

**మోత్కూరు ఏప్రిల్ 25 (జనంసాక్షి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలపై రాజకీయ వివాదం చెలరేగింది. మండలంలోని పాలడుగు, పనకబండ, రాగిబాయి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కావాలనే అడ్డుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాలడుగు గ్రామ సర్పంచ్ రెబెల్ అభ్యర్థిగా పోటీ చేయడం కారణంగా వ్యక్తిగత అక్కసుతో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాజకీయ ద్వేషాలతో గ్రామాల అభివృద్ధిని బలిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కీలకమైందని, అలాంటి పథకం పనులను అడ్డుకోవడం వల్ల పేదలకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో పాటు గ్రామాల్లో అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణం కూడా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నతాధి కారులు తక్షణమే జోక్యం చేసుకుని నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, బీజేపీ మోత్కూర్ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యే తీరును తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం పూర్తిగా అన్యాయమని పేర్కొంటూ, రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. లేదంటే ప్రజల ఆగ్రహానికి గురవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు

**అడ్డగూడూర్/ఏప్రిల్ 25(జనంసాక్షి ప్రతినిధి)**
అడ్డగూడూరు మండలంలోని చౌళ్ళరామారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ మందుల రేణుక ప్రారంభించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం గ్రామ ప్రజలకు ఉపయుక్తంగా నిలవనుంది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఉపసర్పంచ్ తోట కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, దర్శనాల మహేందర్, కమ్మంపాటి నరేష్, తోట భాస్కర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేటి నుండి 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' ప్రారంభం



దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో సెన్సస్-2027 జనాభా లెక్కలలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ నేటి నుంచి మొదలవుతుందని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. పట్టణ ప్రజలు అందరు లింక్ ద్వారా మీ యొక్క ఇంటికి సంబంధించి సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలని సూచించారు. బవ.ఇవనిబబీబ.ణనీల.తిని లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పౌరులందరూ ఈ చారిత్రక ప్రక్రియలో భాగస్వాములుఐ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జనంసాక్షి , దేవరకొండ**

# మోత్కూర్ మున్సిపాల్టీలో సమస్యల పరిష్కారానికి సిపిఎం ధర్నా

**మోత్కూరు ఏప్రిల్ 25 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాల్టీ పరిధిలో కొనసాగుతున్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న మరియు మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడుతూ, జిల్లా పార్టీ పిలుపు మేరకు మున్సిపాల్టీలోని సమస్యలను పరిశీలించినట్లు తెలిపారు. ముఖ్యంగా బృందావన్ కాల్వలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తున్నదని, కాల్వ పక్కన నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే కాల్వ శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి అన్నెపు వాడ వరకు రోడ్డు విస్తరణ చేసి సీసీ రోడ్డు నిర్మించాలని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, నేత గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే డ్రైవర్ కాలనీ, సుందరయ్య కాలనీలలో సీసీ రోడ్లు నిర్మించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో మురికికాల్వ నిర్మాణం కోసం కొన్ని కట్టడాలను కూల్చివేసి పనులు మధ్యలోనే ఆపివేశారని, వెంటనే కాల్వ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మోత్కూర్ మున్సిపాల్టీ పరిధిలోని 12 వార్డుల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, కూరపాటి రాములు, కందుకూరి నర్సింహా, గుండు లక్ష్మి, కందుకూరి అంజమ్మ, లోడ్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**మధిర, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :**
మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ×సూరంశెట్టి కిషోర్× మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో కూడిన రాజకీయ వ్యాఖ్యలు చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను అర్థం చేసుకోకుండా ఆధారరహిత ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పుడు అన్ని విషయాలను స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన తెలిపారు.
ప్రతిపక్ష నాయకుడు కమల్ రాజు తన రాజకీయ ఉనికిని మీడియా హడావిడితో నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని, సమస్యలపై స్థిరమైన పని చేయడం కన్నా ప్రెస్ మీట్ల ద్వారానే గుర్తింపు పొందాలని చూడటం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వంలో రైతుల పంటల కొనుగోళ్ళు, చెల్లింపులు సమయానికి జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. వడ్లు, మొక్కజొన్నలకు సంబంధించిన చెల్లింపులు నెలల తరబడి ఆలస్యమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంట నష్టం సమయంలో బోనకల్ మండలంలో హెలికాప్టర్ పర్యటనలు చేసి పెద్ద హామీలు ఇచ్చినప్పటికీ, అవి అమలులోకి రాలేదని, రైతులకు ప్రత్యక్షంగా న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో పరిస్థితి పూర్తిగా మారిందని ఆయన అన్నారు. రైతులకు వారం రోజుల్లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు, బోనస్‌లు, మొక్కజొన్న చెల్లింపులు అందుతున్నాయని తెలిపారు. ఇది రైతు సంక్షేమానికి ప్రభుత్వ కట్టుబాటును స్పష్టంగా చూపుతోందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన చోట్ల కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, బోనకల్, మధిర, ఎరుపాలెం, చింతకాని వంటి ప్రాంతాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు.గత ప్రభుత్వంలో ఎకరానికి 20 బస్తాల వరకు మాత్రమే కొనుగోలు చేసి, డబ్బులు కూడా ఆలస్యంగా చెల్లించిన పరిస్థితులు ఉడగా, ప్రస్తుతం ప్రభుత్వం ఎకరానికి 50 బస్తాల వరకు కొనుగోలు చేసి వారం రోజుల్లోపే చెల్లింపులు చేస్తూ రైతులకు న్యాయం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా విమర్శలు చేయకుండా, రైతులకు జరుగుతున్న మేలును గుర్తించి నిర్మాణాత్మక సూచనలు చేయాలని ఆయన సూచించారు.గత ప్రభుత్వ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.రైతుల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు, కొనుగోలు ప్రక్రియలు, చెల్లింపులు అన్నీ వేగంగా అమలవుతూ రైతులకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తెపరపు సంగయ్య, ఆవుల కిరణ్, సూర్యదేవర కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, షేక్ జహంగీర్, మైలవరపు చక్రి, తోట సాయి, దూదేకుల జానీతదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా 'అడెపు శ్రీకాంత్' ఎన్నిక



**మోటకొండూరు,ఎప్రిల్ 25(జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్ల తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెం. 202/2010) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని అచ్యుత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అడెపు శ్రీకాంత్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా మరియు భువనగిరి డివిజన్ కమిటీలను ప్రకటించారు.జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడెపు శ్రీకాంత్‌ను రాష్ట్ర నాయకులు మరియు తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం తో ఈ బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ రంగంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**వలిగొండ, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**
మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి కలిసి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వల్లాల వాణి 60,000, పూర సైదమ్మ 28,000, గొలుసుల లక్ష్మయ్య 21,000, రేగు మల్లేశం 32,000 శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సుంకీ మహేందర్, కూర శ్రీనివాస్, బత్తిని నగేష్, ఎల్లంకి నాగమణి, గొలుసుల శాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐటి పాముల రవీంద్ర, ఎమ్మే మల్లేశం, పోలేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ కాలనీకి నూతన మంచినీటి పైప్ లైన్

### వేయించిన అంగడిపేట సర్పంచ్ చిరంజీవి



**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామ పంచాయతీ యందు ఉన్న విద్యానగర్ కాలనీ యందు ఉన్న నీటి సమస్యను అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి నూతన పైప్ లైన్ వేసి మంచి నీటి కొరత సమస్యను తీర్చాడు. వేసవి కాలం దృష్ట విద్యా నగర్ కాలనీలో ఉన్న నీటి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి నూతన పైప్ లైన్ వేయడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగడిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఏ సమస్య ఉన్నా కూడా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు.దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సహకారంతో అంగడిపేట గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

## విద్యుత్ ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ' బొట్ల నరేష్ ' ఎన్నిక



**మోటకొండూరు,ఎప్రిల్ 25(జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెం. 202/2010) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని అచ్యుత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బొట్ల నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా మరియు భువనగిరి డివిజన్ కమిటీలను ప్రకటించారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బొట్ల నరేష్ ను రాష్ట్ర నాయకులు మరియు తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బొట్ల నరేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ రంగంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల హర్షం

**మధిర, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :**
తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభుత్వం, కార్మిక సంఘాల మధ్య జరిగిన సానుకూల చర్చలతో విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో మధిర ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా తదితరులు డిపో వద్ద కార్మికులతో కలిసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. కార్మికుల 32 డిమాండ్లలో ఎక్కువ భాగం పరిష్కారమవ్వడంతో ఉద్యోగుల్లో సంతోషం నెలకొంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్టీసీ చర్చల్లో పాల్గొని సమస్యల పరిష్కారాన్ని సాధ్యమైన విధంగా విజయవంతం చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అయితే ఈ సమ్మె కాలంలో నర్సంపేట డిపో డ్రైవర్ కె. శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించడం హర్షణీయమని తెలిపారు. అదే సమయంలో ఎవ్వరూ ఆత్మహత్యలకు ప్రయత్నించకుండా సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోనధని కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సెక్రటరీ మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తెపరపు సంగయ్య, ఆవుల కిరణ్, సూర్యదేవర కోటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు,సాలిక సురేష్,మైలవరపుచక్రి,దూదేకుల జానీ పాల్గొన్నారు.

## అంగన్వాడీ లో ఘనంగా అన్నప్రాసన వేడుకలు పాల్గొన్న బోనకల్ సర్పంచ్ ,ఉప సర్పంచ్

**బోనకల్ , ఏప్రిల్ 25 ,(జనంసాక్షి):**
మధిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోనకల్ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సంయుక్తంగా అన్నప్రాసన వేడుకలు , ఈసీసీఈ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోనకల్ సర్పంచ్ జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, ఈసీసీఈ డే, అక్షరాభ్యాసం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు పోషకాహార వినియోగం ఎంత అవసరమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ రమాదేవి శిరీష, నాగమణి , రత్నకుమారి, అంగన్వాడి ఆయాలు,ఆశాలు పలువురు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బస్సు ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ వ్యక్తి దుర్మరణం

**కనగల్లు, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**



దేవరకొండ డిపో నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు (టీఎస్ 05బీట 1630) నెంబర్ గల బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ లచ్చుగూడెం స్టేజ్ వద్ద బస్ కోసం నిలబడినవ్యక్తిని ఢీకొనడంతో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది . ఎస్ఐ కే రాజీవ్ రెడ్డి వెల్లడిస్తున్న వివరాల ప్రకారం తురుకోని బావి గ్రామానికి చెందిన పెరిక అంజయ్య ( 58) భార్య రమణమ్మతో ఇంటి వద్ద నుంచి నల్లగొండకు ఆసుపత్రికి వెళ్దామని బయలుదేరి లచ్చుగూడెం స్టేజి వద్ద బస్సు కోసం ఎదురుచూస్తున్నాడు. అదే సమయంలో రెండు బస్సులను చెయ్యెత్తి ఆపిన ఆపకుండా వెళ్ళిపోయినాయి. మరికొద్ది సమయానికి దేవరకొండ డిపోకేచెందిన బస్సు అతివేగంతో స్టేజి వద్దకు వస్తుండగా అంజయ్య చెయ్యెత్తి ఆపిన ఆగకుండా అజాగ్రత్తతో డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడంతో పక్కనే ఉన్న అంజయ్య ఎడమ భుజాన్ని బలంగా ఢీకొట్టడంతో వెంటనే రోడ్డు పై పడగాతల వెనుక భాగంలో బలంగా దెబ్బ తగిలి తీవ్ర రక్తం కారి స్పృహ కూలిపోయినాడు. పక్కనే ఉన్న భార్యతో పాటు అక్కడికి వచ్చిన ప్రజలు 108 కు సమాచార అందించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఆయన వివరించారు. మృతుడి భార్య పెరిక రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దళిత మహిళ సర్పంచ్ పై కుల వివక్షత

మునుగోడు ఏప్రిల్ 25 (జనం సాక్షి )

దళిత ఎస్సి మహిళ సర్పంచ్ పై కుల వివక్షతతో అంటరాని తనంతో దేవాలయంలోకి రానివ్వకుండా గోర అవమాన పరిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై శనివారం మండల తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామ సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ కన్నీటి గాధ అంత కాకపాయే.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార వర్గ బలంతో పెత్తందారి పొగడలకు పోతూ ఏలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామంలో గ్రామ పండగలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే నేను సర్పంచ్ గా ఎన్నిక అయినప్పటి నుంచి వివిధ కార్యక్రమాలలో వివక్ష చూపుతిన్నారని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఈనెల 26వ తారీఖున శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాలకు నాకు ఎలాంటి సమాచారం లేకుండానే బ్రహ్మోత్సవాల తారీకును నిర్ణయించుకున్నారని అంతేగాకుండా నాకు ఎలాంటి సమాచారం లేకుండానే గ్రామంలో డప్పు సాటింపు వేయించి కుల వివక్షత చూపించారని అన్నారు. నేను నామినేటెడ్ పోస్టులో ఎన్నిక కాలేదని ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ప్రతినిధిగా గ్రామ ప్రధమ స్థానంలో ఉన్నానని నేను మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళాననే అక్కస్సుతోనే శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి ఆలయా అధ్యక్షులు , కమిటీ సభ్యులు తమకు ఎలాంటి సమాచారం లేకుండా అంటరానితనం చూపుతున్నారని అన్నారు. శివరాత్రికి పండగ సందర్భంగా దేవాలయంలోకి కూడా నన్ను ఆహ్వానించలేదని మనోవేదన చెందారు. నేను ఎన్నికలలో గెలిచిన అనంతరం గ్రామ ప్రజలకు గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవస్థానం నిర్మాణం చేస్తానని మాట ఇచ్చానని ఆ మాట ప్రకారంగానే గుడి నిర్మాణం చేయడానికి మేము వెళ్లినప్పుడు అక్కడ కూడా నన్ను అడ్డుకొని నానా ఇబ్బందులకు గురిచేసిన విషయాలను గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి కుల వివక్షతలకు తావు లేకుండా చూడాలని కోరారు. ఇలాంటి వివక్షతలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అయితగొని యాదయ్య, అఖిలపక్ష నాయకులు సింగపంగా ఎల్లయ్య, మాదరబోయిన పరమేష్, సింగపంగా జయకృష్ణ, కట్ట లింగస్వామి, సింగపంగా అశోక్, సింగపంగా నరేష్, సింగపంగా మధుకర్, పగిళ్ల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల పేరు చెప్పి బాధితుల నుండి డబ్బులు వసూలు చేసిన దళారుల పై ఛీటింగ్ కేసు నమోదు

**దేవరకొండ, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో పోలీసుల పేరుతో డబ్బులు వసూలు చేసిన ఇద్దరు దళారులపై చీటింగ్ చేసిన నమోదు చేసినట్లు స్థానిక సీఐ పి వెంకట్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాటికొల్ గ్రామ నివాసి అయిన జూలూరు నాగేశ్ తండ్రి బాలయ్య, తన భార్య రాధికకు గత కొన్ని రోజులుగా సంసార విషయం లో గొడవలు జరుగుతున్నాందున ఇట్టి విషయం లో మధ్యవర్తులు జూలూరు రేణు గౌడ్, వెంకటయ్య లు నీపై దేవరకొండ పోలీసు స్టేషన్ లో కేస్ అయినది ఇట్టి విషయం లో దేవరకొండ సీఐ లక్ష రూపాయలు అడుగుతున్నారని,అతని వద్ద జూలూరు రేణు గౌడ్ మరియు వెంకటయ్య లు లక్ష రూపాయలు వసూలు చేసి తనను మోసం చేసి నట్టు దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తుపై దేవరకొండ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 155/2026 ఓ /ఎస్ 31874) ఆర్ /డబ్ల్యూ 345 ఎస్ బి ఎన్ ఎస్ యాక్ట్ -2023 గా ఛీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు.ఇట్టి కేసు విచారణలో భాగంగా దరఖాస్తు దారుడు జూలూరు నాగేశ్ పై దేవరకొండ పోలీసు స్టేషన్ లో ఎలాంటి కేస్ నమోదు కాలేదని,జూలూరు నాగేశ్ తన అత్త మామలు తన ఇంటిపై సి ఆర్ నెంబర్ 125/ 20260/ఎస్ 329(4), 126(2), 115(2), 351(2), 352 ఆర్ /డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ యాక్ట్ పై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేసి , అతడు ఇట్టి కేస్ లో దరఖాస్తు దారుడు మాత్రమే ఉన్నాడు. పేద్ద మనుషులు ఐనా జూలూరు రేణు గౌడ్ మరియు వెంకటయ్యలు దరఖాస్తు దారుడు పై తనభార్య రాధిక వెల్లండ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన క్లేస్ విషయం లో దరఖాస్తు దారుడు జూలూరు నాగేశ్పై కేస్ కాకుండా చూసు కుంటాం అని జూలూరు నాగేశ్ వద్ద లక్ష రూపాయలు వసూలు చేసి అతనిని మోసం చేసినట్లు తెలిపారు.

అతనిపై కేస్ విషయం వెల్లండ పోలీసు స్టేషన్, నాగర్ కర్నూల్ జిల్లాకు సంబందించినది. అతని పై కేస్ విషయం కానీ, డబ్బులు లక్ష రూపాయలు అడుగుతున్న విషయం గాని దేవరకొండ ఇన్స్పెక్టర్ కి గాని, దేవరకొండ పోలీసు స్టేషన్ తో గాని ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కేవలం వెల్లండ పోలీసు స్టేషన్, నాగర్ కర్నూల్ జిల్లా లో దరఖాస్తు దారుడు జూలూరు నాగేశ్ పై కేస్ కాకుండా చూడడం కోసం పేద్ద మనుషులు ఐనా జూలూరు రేణు గౌడ్,వెంకటయ్య లు దరఖాస్తు దారుడు వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి అతనిని మోసం చేసారని అన్నారు.

పోలీసు స్టేషన్లో బాదితులు ఎటు వంటి పిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ ను ఆశ్రయించాలని, మద్యవర్తులను, ఎటువంటి దళారులను నమ్మి మోసపోకూడదని తెలిపారు. నేరుగా పోలీసు స్టేషన్ ను ఆశ్రయించి సేవలను ఉచితంగా పొంది తమ సమస్యలను పరిష్కరిం చుకోవలసిం దిగా కోరారు. దళారులు ఎవరైనా అమాయక ప్రజలను పోలీసు వారి పేరు చెప్పి చెప్పి డబ్బులు వసూలు చేస్తే వారిపై పోలీసు కేస్ లు నమోదు చేసి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి హెచ్చరించారు.



# మృత్యుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 25. (జనంసాక్షి):**

సంస్థాన్ నారాయణపురం మండలంలోని కంకణాలగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సిరిపంగి రమేష్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ఆర్థికసాయంగా 5,000 రూపాయలు చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి సహకారంతో కంకణాలగూడెం మాజీ సర్పంచ్ శైలజ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపంగి బాలకృష్ణ,చేతుల మీదుగా అందజేశారు. కద్తాల నరసింహ 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కంకణాలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈద శంకరయ్య, ముడుపు రంగారెడ్డి,బండారి మాధవరెడ్డి,సరిపెల్లి యాదయ్య,బూరుగు వెంకటయ్య,సంపతీ శివారెడ్డి,కద్తాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**నూతనకల్ ఏప్రిల్ 25 (జనంసాక్షి)**



ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు వైద్యాధికారి డాక్టర్ ఆశ్రిత మాట్లాడుతూ భారత దేశం నుండి 2030 నాటికి మలేరియా నిర్మూలనకు ప్రేరణతో ముందుకు ఇప్పుడు మనం చేయగలం అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు మలేరియాను హాని కలిగించే ఆడ అనాఫిసిస్ దోమ మన ఇంటి పరిసరాలలో వాడకం నీటిలో స్థావరం ఏర్పాటు చేసుకొని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి రాత్రి పూట కుట్టడం వలన ప్లాస్మోడియం పాల్సిపరం, ప్లాస్మోడియం వైవాక్స్ మలేరియా జ్వరం వస్తుందని తెలిపారు కిటికీలకు జాలిలు బిగించాలని, దోమ తెరలు వాడాలని,తగు జాగ్రత్తలు తీసువాలని సూచించారు ఎవరికైనా జ్వరం బారిన పడినట్లయిఅతే ఆరోగ్య సిబ్బంది లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ అయితే మందులు వాడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్, చిన్ని హెల్త్ సూపర్వైజర్ , ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలి

## వ్యవసాయ అధికారి సరిత

**హాలియా జనం సాక్షి ఏప్రిల్ 25**

హాలియా వ్యవసాయ డివిజన్లో వానకాలం-2026 సమీక్ష సమావేశంకొత్తపల్లి, ఏప్రిల్ 25: వానకాలం-2026 వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, హాలియా వ్యవసాయ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల సీడ్స్, పెస్టిసైడ్స్, ఎరువుల డీలర్లతో హాలియా సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీమతి ఎం. సరిత గారి ఆధ్వర్యంలో కొత్తపల్లి రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమతి సరిత గారు మాట్లాడుతూ, డీలర్లు తప్పనిసరిగా పాటించాల్సిన ముఖ్య సూచనలు ఇలా ఉన్నాయని తెలిపారు:లైసెన్సు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాపారం ప్రారంభించరాదు. ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా వఖూా యంత్రం ద్వారానే నిర్వహించాలి. కాలం చెల్లిన మరియు నిషేధిత పురుగుమందులను అమ్మరాదు.ఊ ప్రత్తి విత్తనాలు మరియు లూజ్ విత్తనాల విక్రయం పూర్తిగా నిషేధం.రైతులకు విక్రయించిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి.బిల్లుపై రైతు, డీలర్ సంతకాలు తప్పనిసరి.ఎరువులను ఒకే రైతుకు అధిక పరిమాణంలో విక్రయించకుండా, అన్ని రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలి.



## వాసవిమాత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం హర్షనీయం

**సూర్యాపేట (జనంసాక్షి):** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య పొలిటికల్ జేఏసీ జిల్లా చైర్మన్, మాజీ మున్సిపల్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదితా లక్షాధి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తరతరాలుగా ఆర్యవైశ్యులు తమ కుల దేవతగా పూజలు చేస్తున్న వాసవి మాత జయంతిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గౌరవం కల్పించడం పట్ల వారు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తాకి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 26న జిల్లాలో అధికారికంగా నిర్వహించే వాసవి మాత జయంతి కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, సింగిరికొండ రవీందర్, మంచాల రంగయ్య, బెలిదె శ్రీనివాసులు, కుక్కడపు శ్రీనవాస్, చల్లా లక్ష్మయ్య, బిక్కుమళ్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్, గుండా రమేష్, కక్కిరేణి మోహన్ , బచ్చు పురుషోత్తం, కొండ్లె కృష్ణయ్య, పెనుగొండ మల్లిఖార్జున్,సోమ ప్రవీణ్ , కర్నాటి వంశీ,శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రియాలలో కాటమయ్యకు ఘనంగా జలాభిషేకం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 25 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్యకు ఘనంగా జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర చిన్న శంకరయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, పెద్ద గౌడ్ ఎర్ర వెంకటేష్, గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బందారపు రాములు, కార్యదర్శి బీమాగోని రాజారాం, కోశాధికారి బద్దం నర్సింహ, బండి సత్యనారాయణ, గడ్డం శేఖర్, బీమాగోని నరిసింహ, సుర్వి బాలరాజు, బండి రవి, పబ్బు యాదయ్య, గడ్డం శెట్టి, పానుగంటి రమేష్, బండి గోవర్ధన్, ఎర్ర లక్ష్మణ్, ఎర్ర చందు, ఎర్ర కంట్లం, గడ్డం రాజు, ఎర్ర విక్రమ్, ఎర్ర గణేష్, గంగాపురం అర్జున్, అంతటి నవీన్, ఎర్ర శివ, చిలివేరు సత్యనారాయణ, పబ్బు వెంకటేష్, పబ్బు శివ, పాలకూరి జంగయ్య, బొమ్మల రమేష్, బొమ్మల వెంకటేష్, గంగాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘానికి జిల్లా నూతన కమిటీ

### జిల్లా అధ్యక్షుడిగా ఎం.ఆర్. రవీందర్, కార్యదర్శిగా బొట్ల రాజేశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక

**భువనగిరి, ఏప్రిల్ 25 (జనంసాక్షి)** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరిలోని ఎల్లమ్మ టెంపుల్ సమీప అచ్యుత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టీజీస్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి ఎస్. రాములు, ట్రాన్స్‌కో రాష్ట్ర అధ్యక్షుడు పి. రాజనర్సు, సరూర్‌నగర్ అధ్యక్షుడు పి. రవీందర్, హబ్సిగూడ సర్కిల్ అధ్యక్షుడు ఇ. జనార్ధన్, భువనగిరి ఏఈ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతంగి శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ట్రేడ్ యూనియన్లకు దీటుగా పోరాడుతుందని అన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో సంఘం ముందుంటుందని పేర్కొన్నారు. నూతన జిల్లా కమిటీలో అధ్యక్షుడిగా ఎం.ఆర్. రవీందర్, కార్యదర్శిగా బొట్ల రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా వంగాల మల్లేష్, ఆడెపు శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహ నాయక్, అసిస్టెంట్ సెక్రటరీగా నల్ల మహేష్, చీఫ్ అడ్వైజర్‌గా సి.హెచ్. పాపులు, ఖజాంచిగా ఎం. లింగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి. సిద్దేశ్వర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రమేష్, జయరాజులను ఎన్నుకున్నారు. భువనగిరి డివిజన్ కమిటీలో అధ్యక్షుడిగా బాలెంల దుర్గయ్య, కార్యదర్శిగా కందుకూరు యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొట్ల నరేష్, ఉపాధ్యక్షులుగా పొడిచేటి మహేష్, గోవర్ధన్, అసిస్టెంట్ సెక్రటరీగా వీసం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బద్దుల శివ, ఖజాంచిగా భూపతి మల్లేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నరసింహ, భరత్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## 43వ డివిజన్ ప్రజలకు రత్నావత్ దినేష్ ఆధ్వర్యంలో సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో నేడు మెగా వైద్య శిబిరం

**ఖమ్మం, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**

జంగాల రాజేశ్వరరావు సేవ్ లివర్ ఫౌండేషన్ ద్వారా ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ రేవతి సెంటర్ వద్ద ఉన్న సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యం తో నేడు 26-04- 2026 ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రత్నావత్ దినేష్ ,నవీన్ కుమార్ , సంతోష్ ఆధ్వర్యం లో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. 43వ డివిజన్ ప్రజలకు ఉచితంగా వివిధ వైద్య పరీక్షలు అందించనున్న ఈ శిబిరంలో బీపీ, షుగర్, బీఎంఐ, ఫీవర్ చెక్ వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్ (ఎముకల ఆరోగ్య పరీక్ష), లివర్ స్కాన్ (ఫైబ్రో స్కాన్), సీబీపీ, యూరిక్ యాసిడ్, క్రియాటినిన్, కాల్షియం వంటి కీలక పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు సునీల్ కుమార్ జంగాల వారి వైద్య బృందం పాల్గొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించనున్నారు. సాధారణంగా రూ.7100 వరకు ఖర్చయ్యే ఈ పరీక్షలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి వర్గాలు సూచించాయి. వైద్య సేవలను ప్రజల దరి చేరుస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మౌలిక వసతులు కల్పించాలని జిల్లా జడ్జికి బార్ అసోసియేషన్ విన్నపం

**భద్రాచలం ఏప్రిల్ 25 (జనంసాక్షి)**

భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్, అడిషనల్ కోర్టు ప్రాంగణంలో కక్షిదారులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా సెషన్స్ జడ్జి జి. ప్రేమలత కి భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన జిల్లా జడ్జి సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు ఆవరణలో ఉన్న ఇబ్బందులను జిల్లా జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా దూర ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారుల సౌకర్యార్థం కోర్టు ప్రాంగణంలో కోర్టుకు వచ్చే ప్రజల కోసం నాణ్యమైన ఆహారం, అందుబాటులో ఉండేలా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి. అత్యవసర పత్రాల నకళ్ల కోసం బయటకు వెళ్లకుండా ప్రాంగ˘ణంలోనే జిరాక్స్ మిషన్ అందుబాటులో ఉంచాలని, న్యాయవాదులకు, కక్షిదారులకు అవసరమైన ఇతర కార్యాలయ పనుల కోసం తగిన వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ టి. లలిత, లైబ్రరీ సెక్రటరీ పగడాల కవిత, లేడీ రిప్రజెంటేటివ్ ఎం. తరుణి, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు పోకల మోహన్ కృష్ణ, ఆశ్రిత, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మొదటి జనగణన

### సెన్సెస్ ను సమగ్రంగా పారదర్శకంగా నిర్వహించాలి

### గణన చార్జ్ అధికారి పి శ్రీనివాసరావు

**నూతనకల్ ఏప్రిల్25 (జనంసాక్షి)**

జనాభా గణన 2027 పై సూపర్వైజర్లు ఏనుమిరేటర్స్ శిక్షణా కార్యక్రమం శనివారం పూర్తి అయింది ఈ యొక్క జనాభా గణన రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల ప్రణాళిక సిద్ధం చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చార్జ్ అధికారి పి శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత అన్నారు.కావున మండలం లోని ప్రజలందరూ తమ ఇంటి వద్దకు వచ్చే జనాభా గణన గురించి వచ్చే సిబ్బందికి సహకరించి తమ యొక్క కుటుంబం వివరాలను అందించవలసినదిగా కోరారు .మీరు అందించిన సమాచారం రిజిస్ట్రార్ జనరల్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో అతి గోప్యంగా ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత సెన్సస్ మాస్టర్ ట్రైనర్స్ కొరివి మధు యాదవ్, వెంకన్న ఏఎస్ఓ సందీప్ యాదవ్ ఎన్యూమినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా పోరాడిన నేత ఏలూరి

## ❑కార్యకర్తలను వెన్నంటే నిలిచిన ధీశాలి ❑గాంధీనగర్ ఏలూరి వర్ధంతి సభ





కారేపల్లి, ఏప్రిల్ 25(జనంసాక్షి) : అణచివేతకు గురవుతున్న పేదలకు అండగా ఉండి పోరాడిన నేత అమరజీవి ఏలూరి లక్ష్మీనారాయణ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగుసత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు లు అన్నారు. ఏలూరి లక్ష్మీనారాయణ స్వగ్రామం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో శనివారం ఆయన 34వ వర్ధంతిని నిర్వహించారు. ఏలూరి స్థూపానికి నాయకులు పూలమాలలు నివాళ్లు అర్పించారు. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేసగాని రాంమ్మూర్తి ఎగరవేశారు. ఈసందర్భంగా మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన పనిని తూచతప్పకుండా ఆచరిస్తూ శత్రువుల దాడుల నుండి కార్యకర్తలను కాపాడుతూ వారి వెన్నంటే నిలిచిన ధీశాలి ఏలూరి అని కొనియాడారు. ప్రజలను చైతన్యం చేయటంలో ఏలూరి మించిన వారు లేరని అందుకే వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. బీజేపీ ఏలుబడిలో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట మసకబారుతుం దన్నారు. స్వతంత్ర విధానం పక్కనపెట్టి అమెరికా తొత్తుగా నిలుస్తుందన్నారు. అధికార పీఠం నిలుపుకోవటానికి కుల,మత, ప్రాంతీయ విభేదాలను సృష్టించటం తప్ప ప్రజలకు, దేశానికి చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. చేసిన హామీలు అమలు చేయటంలో వైఫల్యం చెందిందన్నారు. అరకొరగా రుణమాఫీ, రైతు భరోసా, ఆత్మీయ భరోసా అమలు, గ్యాస్ సబ్సిడీ, పంట కొనుగోలు కేంద్రాల తెరవటంలో వైఫల్యం కనిపిస్తుందన్నారు. కొత్తవాగ్దానాలు ప్రజల ముందుకు తెచ్చి మభ్యపుచ్చాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. పేదలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించటమే ఏలూరికి మనమిచ్చే నివాళ్లు అని అన్నారు. 26వ తేదిన ఖమ్మంలో ఏలూరి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, మండల నాయకులు కరపటి సీతారాములు, రేగళ్ల మంగయ్య, ఎండి ఇస్మాయిల్, దాసరి మల్లయ్య, అజ్మీర శోభన్, కల్తీ రామచంద్రు, పండగ కొండయ్య, పోతర్ల నాగేశ్వరరావు, షేక్ సైదులు, ఎనమనగండ్ల రవి, బోజడ్ల గోవిందరావు, తేజావత్ చందర్, పూనెం బాబు, గోవర్ధనగిరి దశరథ, ఎరిపోతు ముత్యాలు, ఈసాల పగడయ్య, అడపా రామనాథం, గుండా వెంకటరెడ్డి వేముల రామ్మూర్తి, బత్తుల శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు, ఉపేంద్రచారి ఇతరులు పాల్గొన్నారు.



## అప్పాయిగూడెం అభివృద్ధికి నిధులివ్వండి

### వైరా ఎమ్మెల్యేకు సర్పంచ్ దండు ప్రవీణ్ వినతి

**కారేపల్లి, ఏప్రిల్ 25(జనంసాక్షి) :** కారేపల్లి మండలం ప్రభుత్వ విద్యాసంస్థలకు కేంద్రమైన అప్పాయిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వినతిపత్రం అందజేశారు. శనివారం వైరా లో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేలను కలిసి సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి వసతుల అభివృద్ధికి కావల్సిన నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. అప్పాయిగూడెంను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామస్తులు తోటమల్ల వెంకన్న, కుమ్మరి విష్ణుబాబు తదితరులు ఉన్నారు.

# రైతులు జీవన ఎరువుల వాడకం పెంచుకోవాలి

## అన్నారం బ్రిడ్జి గ్రామంలో రైతులకు అవగాహన కనిపిస్తున్న ఏ. కిరణ్ కుమార్




**పెన్ పహాడ్, ఏప్రిల్ 25 (జనం సాక్షి ) ;** రైతులు తమ భూముల్లో జీవన ఎరువులు వాడి భూసారం పెంచుకోవాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో నిర్వహించిన 'సమగ్ర ఎరువుల యాజమాన్యం' అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ, రైతులు తమ నేల స్వభావాన్ని తెలుసుకోకుండా రసాయన ఎరువులు వాడటం వల్ల సాగు ఖర్చులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూసార పరీక్షల ద్వారా నేలలోని పోషకాలతో పాటు చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చని, తద్వారా అవసరమైన మేరకే ఎరువులు వాడుతూ భూసారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. శాస్త్రీయ పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించి గడ్డిపల్లి కేవీకే కేంద్రానికి పంపితే, పరీక్షలు నిర్వహించి రైతులకు 'భూ ఆరోగ్య పత్రాలు' అందజేస్తామని ఆయన వెల్లడించారు.మట్టి నమూనాల సేకరణపై అవగాహన కోసం రైతులు 7893989055 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరీ రామారావు, పంచాయతీ కార్యదర్శి గీత రాణి, మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్, ఏఈఓ శ్రావణి, గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై మోహన్ బాబు అన్నారు. శనివారం పట్టణంలోని సాయిబాబా థియేటర్ రోడ్డులో ఫోకస్ అకాడమీ 40 రోజుల ప్రయివేట్ శిక్షణ తరగతుల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ వేసవి సెలవుల్లో సమయం వృధా చేయకుండా రోజు రెండు గంటలు వారి యొక్క స్కిల్స్ ను ఇంప్రూవ్ చేసుకొని వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త విషయాలు, బేసిక్స్ , నేర్చుకోమని చెప్పారు. అలాగే మొబైల్ ఫోన్, టీవీ కీ దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ పయ్యావుల ప్రకాష్, స్వాతి, గాబుల శ్రీను, సుధీర్ , ప్రసాద్ , ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి యువతను కాపాడండి

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో భువనగిరిలో భారీ అవగాహన ర్యాలీ




**భువనగిరి, ఏప్రిల్ 25 (జనంసాక్షి)** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలని ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ శ్రీమతి స్వర్ణలత, భువనగిరి అధ్యక్షురాలు లావణ్య, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ అధ్యక్షురాలు జయంతి కన్నాన్ సమక్షంలో శనివారం పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ నుంచి వినాయక చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీని జిల్లా చైర్మన్ స్వర్ణలత "సే నో టు డ్రగ్స్" స్టిక్కర్లను విడుదల చేసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. "డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం", "యువతను మత్తు పదార్థాల నుంచి కాపాడుకుందాం" అనే నినాదాలతో సభ్యులు, ప్రజలు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి మాట్లాడుతూ సమాజంలో యువత చాపకింద నీరులా మత్తు పదార్థాలకు బానిసలవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులను ఆమె అభినందించారు. వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల కూడా పాల్గొన్నారు. అనంతరం మాస్కుంట సమీపంలోని పాత వివేరా హోటల్‌లో ఇన్నర్ వీల్ క్లబ్ అధికారిక చైర్మన్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి, సికింద్రాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల వసతి గృహానికి సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. అలాగే భువనగిరి బస్టాండ్ ఎదురుగా కాలేజ్ గ్రౌండ్ గేటు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. మహిళలు, బాలికల అభ్యున్నతి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా చైర్మన్ స్వర్ణలత సూచించారు. ఈ సందర్భంగా కళ్యాణి, అనిత, సరిత, వరలక్ష్మి, సుమలకు కొత్త సభ్యత్వాలు అందజేసి పిన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ వెంకమ్మ సిస్టర్, ట్రెజరర్ పెండెం స్వాతి, ఎడిటర్ స్రవంతి, ఉమా, పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ, సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ, హ్యూమన్ రైట్స్ సభ్యులు, ట్రాఫిక్ పోలీసులు, రెడ్ క్రాస్, రోటరీ, యాక్షన్ ఎయిడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.